**"అంగట్లో** అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని" అన్న సామెతకు అనుగుణంగా ఉంది రాజారావు బ్రతుకు. మంచి ఉద్యోగమే కాని తరుచు బదిలీలు ఉంటాయి అన్న కారణంగా ప్రమోషన్లేవీ తీసుకోక, తోటి వాళ్ళంతా ఆఫీసర్లయిపోతే తనింకా సెక్షను ఆఫీసరుగా కాలం వెళ్ళబుచ్చుతున్నాడు.


రాజారావుకి అరవై ఎకరాల మామిడితోపు ఉంది. దానిలో బంగినపల్లి, రసాలు, కలెక్టరు కాయలు వగైరాలు ఎన్నో కాసినా, తను కనీసం వాటి వాసనయినా చూచిన పాపాన పోలేదు. కారణం తనకి తీపంటే ఇష్టం లేక కాదు. తను 'డయాబెటిక్' అని డాక్టర్లు నిర్ణయించడమే. తన తోటి మిత్రులు మాటి మాటికీ ఏదో ఒక వంక మీద హుషారుగా మందు కొడ్తూనే ఉంటారు. మరి తనో... మద్యపానాన్ని మొరార్జీ లాగా అసహ్యించుకోకపోయినా ఒక చుక్క కూడా త్రాగడానికి నోచుకోలేదు. కారణం- రక్తపుపోటు (హై. బి. పి.)

ఇవన్నీ అలాగ ఉండనీయండి. తన కున్న సొంత ఇల్లు ఒక పెద్ద భవంతి. తాతలనాడు కట్టించబడ్డ ఆ రెండంతస్తుల బంగళాలో క్రింద పోర్షనులో తన సంసారం. అంటే, తను, భార్య లక్ష్మి, మగపిల్ల లిద్దరు. మొన్నటి వరకు ప్రక్క పోర్షనులో ఓ జంట ఉండేది. పిల్లలు పెద్ద వాళ్ళవుతున్నారు. 'తనకి క్రింది భాగం అంతా కావాలి' అంటే, మొదట కొంచెం సణిగినా ఎలాగో అలాగా ఖాళీ అయితే చేశారు. సణగడం ఎందుకంటే, అంత మంచి సెంటరులో తమ పోర్షనుని కేవలం నూట ఏభై రూపాయలకు మాత్రమే అద్దె కివ్వడం. కారణం- వాళ్ళు వాళ్ళ తాతల నాటి నుండి ఆ ఇంట్లోనే ఉన్నారట. ఎటొచ్చీ తను హోమ్ డిపార్టుమెంటులో సెక్షను ఆఫీసరుగా పనిచేస్తూ ఉండటం మూలాన కొంచెం ఒత్తిడి చేయగానే ఆ కొత్త దంపతులు ఇల్లు ఖాళీ చేసి బయటపడ్డారు.

అదే పోర్షనుకు ఇప్పుడు రాజారావు నెలకి ఎనిమిది వందల చొప్పున ఆరునెలల కిరాయి అడ్వాన్సుగా ఇచ్చిన వాళ్ళకు ఇల్లు ఇవ్వాలని, పై పోర్షను కూడా నయాన్నో, భయాన్నో నచ్చజెప్పి, ఖాళీ చేయిస్తే తనకు ఆదాయం మరో పదిహేను వందలు ఖాయం అని ఆనంద డోలికల్లో విహరిస్తూ ఉండేవాడు. 'ఇక నాకేమిటి! పెద్దవాడు బి.కామ్. రెండవవాడు ఇంటర్! చదువుల్లో అంత తీసిపోయిన వాళ్ళేమీ కాదు. ఇంకో అయిదేండ్లలో తన జీవితమే మారిపోతుంది. తనరు రాబోయే కిరాయిల దృష్ట్యా పిల్ల లిద్దరూ ఎదిగి చేతికి వస్తే కట్నంగా కనీసం ఒక్కొక్కరికి ఏభై వేలయినా రాబట్టుకుని కాలు మీద కాలేసుకుని కాలం గడుపుతాను' అని కలలు కన్న రాజారావుకి కలలు కల్లల య్యాయి. పై పోర్షనులో అద్దె కుంటున్న రామలింగం ప్రవర్తనతో!

మేడపైన పది విశాలమైన గదు లున్నాయి. అందులో తన తాతల నాటివి కొన్ని పురాతన వస్తువులు- అంటే రంగూన్ టేకు బల్లలు, చైనా పింగాణీ పాత్రలు, ఇరాన్ జరీ దుస్తులు, పర్షియన్ తివాచీలు భద్రపరచిన రెండు గదులు తప్ప మిగతా ఎనిమిది గదుల్లోను రామలింగంగారి వంశం గత నలభై ఏళ్ళుగా అద్దెకు ఉంటూనే ఉన్నారు. అందుకే వాళ్ళిచ్చే అద్దె కూడా ఏదో నామమాత్రమే. నెలకి రెండు వందల రూపాయలు. ఇప్పుడు అది ఖాళీ అయితే దానికి కనీసం వెయ్యి రూపాయలైనా వస్తుంది. మరి, ఈ రామలింగం మాత్రం రాజారావుపాలిటి ఏకు మేకై కూర్చున్నాడు.


నయాన చెప్పి చూశాడు. పప్పులేమీ ఉడకలేదు. వెంటనే తనొక ప్లాను వేశాడు. మునిసిపా



లిటీ వాళ్ళకి కొంత లంచ మిచ్చి 'తనుంటున్న ఇల్లు చాలా పాతబడిపోయింది. ఉండటానికి అసలు పనికిరాదు. తక్షణమే కూలగొట్టడానికి ఇంటి యజమాని తగు శ్రద్ధ వహించాలి' అని ఒక నోటీసు పంపించుకున్నాడు. అది చూసైనా రామలింగం బెంబేలెత్తి ఖాళీ చేస్తాడేమోనని. అయితే, ఆ రామలింగం చూడడానికి అమాయకంగా ఉన్నా, గట్టి పిండం లాగే ఉన్నాడు. అదే మునిసిపాలిటీ వారికి తనూ కొంత లంచ మిచ్చి ఆ నోటీసు

# గెలుపు ఓటముల మలుపుల్లో...

నూకల సీతారామారావు



పొరబాటున ఇవ్వబడినట్టు. అందులోని సూచన లు మరొక బంగళాపని మరో లెటరు తీసుకొచ్చే డు. దాంతో రాజారావుకి మతిపోయింది.

ఒకరోజు తను బాగా ఏపుగా ఎదిగిన తన ఇద్దరు కొడుకుల్ని తీసుకుని నేరుగా రామలింగం పోర్షను కెళ్ళి తలుపు కొట్టేడు తెల్లవారుఝామున అయిదు గంటలకి. "మీరేం మాట్లాడకుండా నా ప్రక్కనే నుంచోండి" అని పిల్ల లిద్దర్నీ పురమా యించేడు. వాళ్ళనలే ఇల్లు తీసి వందిరే సే రకం కాబట్టి.

తలుపు తీయగానే రామలింగంగారి ఏకైక పుత్రి కా రత్నం రాజేశ్వరి శనివారం కావటం మూలాన అప్పుడే తలంటుకున్న జుట్టు ఆరబోసుకుని, నల్ల టి ఆ కురుల మధ్య వెన్నెల రంగు ముఖంతో, దొండపండు లాంటి పెదవులు, వాటి మధ్య, దానిమ్మ గింజల్లాంటి పలు వరుసతో చూడ ముచ్చటగా ఉంది. "నూనూగు మీసాల నూత్న యౌవనం"లో ఉన్న రాజారావు కుమారులు మాత్రం ఆ ముగ్ధని చూస్తూనే మూగబోయారు. ఇంతలోనే రామలింగం, "ఎవరూ?" అంటూ బయటికి వచ్చి, 'రాజారావు అండ్ సన్స్'ని చూసి ఒక్కసారి ఆశ్చర్యపోయి తమాయించు కుని 'ఏమిటి?' అన్నట్లు చూశాడు. కనీసం ఇంట్లో కొచ్చి కూర్చోమనైనా అనకుండా!

"మీరు ఇల్లు ఖాళీ చేయండి. ఇప్పుడు మాకు..." ఇంకా రాజారావు ఏదో మాట్లాడే లోపే రామలింగం కాట్ల కుక్కలా రాజారావు మీద పడ్డాడు. రాజారావు బి. పి. హఠాత్తుగా 140/100కి చేరుకుంది. ఒళ్ళంతా చెమట పట్టి కళ్ళు తిరుగు తున్నట్లుగా ఉంటే, ఎలాగైతేనేం పిల్లల సహా యంతో మెట్లు దిగి క్రిందికి కొచ్చి పడ్డాడు.

ఏది ఏలాగైతేనేం, రాజారావు చెయ్యవలసిన ప్రయత్నాలు అన్నీ చేసి విఫలమై ఇక రామ లింగం ఇల్లు ఖాళీ చేయడని ఇంకా నీరుకారిపో వడం మొదలెట్టేడు.

ఒకరోజు బస్తీలో ఉండే పెద్దలు కొందరిని బ్రతిమాలి వాళ్ళని రామలింగం వద్దకు పంపించి, "ఇలా చేయడం బాగా లేదు. ఇన్నేళ్ళు ఇంట్లో ఉండి ఇప్పుడు ఈ ప్రవర్తన మంచిది కాదు. దేనికైనా న్యాయం ఉండాలి" అని చెప్పించాడు. దానికి రామలింగం చెప్పు పుచ్చుకుని కొట్టినట్లు, "మీరందరూ మీ మీ ఇళ్ళలో ఎన్నేళ్ళ నుంచి ఉంటున్నారు? మీ రిస్తున్న అద్దె ఎంత? మీ రిప్పుడు మీ ఇంటివాళ్ళు ఖాళీ చెయ్యమంటే చేస్తారా?" అని వాళ్ళని దులిపేస్తే, వాళ్ళందరూ మూడేసి మెట్లు చొప్పున దూకుతూ క్రింద నిలబడున్న రాజారావు మొహమైనా చూడకుండా బయటికి వెళ్ళిపోయేరు. ఆ రోజు నుండీ వాళ్ళు రాజారావు ఇంటివైపు చూస్తే ఒట్టు.

ఇది ఇలా ఉండగా, ఒకరోజు భార్య లక్ష్మి ఇచ్చిన కాఫీ త్రాగుతూ పై కప్పుకేసి చూస్తున్న రాజారావుకి మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. తను హోమ్ డిపార్టుమెంటులో సెక్షను ఆఫీసరు గా ఇన్నేళ్ళు పని చేస్తూ పోలీసు డిపార్టుమెంటులో మంచి పలుకుబడి సంపాదించుకున్నాడు. ఈ బస్తీ తాలూకు పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టరు మొ న్నొచ్చి "తన నిక్కడ నుంచి బదిలీ చేయిస్తున్నా రు. దయచేసి మా డి. ఐ. జి. గారితో మాట్లాడి నాకు బదిలీ కాకుండా చూడండి" అంటే ఒక ఫోనుతో ఆ ట్రాన్స్‌ఫర్ ఆపగలిగిన తన కోసం ఆ ఎస్. ఐ. ఏమైనా చేస్తాడనుకుంటూ ఆ ఇన్‌స్పె క్టరును పిలిపించి విషయమంతా చెప్పేడు.

రాజారావు బాధలు విన్న ఇన్‌స్పెక్టరు, "మీరే మీ బాధపడకండి. సార్. వాణ్ణి మూడు రోజుల్లో ఇల్లు ఖాళీ చేయించే బాధ్యత నాది" అన్నప్పుడు రాజారావు సంతోషంతో ఎగిరి గంతేసి తరువాత ఎస్. ఐ. ని పట్టుకుని గట్టిగా ముద్దు పెట్టుకుందా మనుకున్నాడు, 'మా నాయనే' అంటూ.

ఆరోజు సాయంత్రం ఎస్. ఐ. కొంచెం డోసులో ఇద్దరు దృఢకాయుల్ని తీసుకుని రాజారా వు ఇంట్లో ఉన్నా పలుకరించకుండా చకాచకా

మెట్లెక్కి రామలింగం ఇంటి కెళ్ళేడు. తలుపు తట్టిన చప్పుడుకు రామలింగం తలుపు తీసేడు. ఎదురుగా ఉన్న ఎస్.ఐ. ని,ప్రక్కనే ఉన్న ఆ ఇద్దరిని చూసి మొదట కొంచెం కంగారువడ్డా వరిస్థితిని అర్థం చేసుకుని 'ఏమిటండీ' అన్నాడు,ఎస్.ఐ. ని వినయంగా. "ఎవడ్రా నువ్వు? నీ అబ్బ సొమ్మా ఈ ఇల్లు? ఖాళీ చేయమంటే నఖరాలు చేస్తున్నావట. దొంగనా కొడకా" అంటూ ఏదో అనబోయాడు. ఇంతలోనే. ఆ ఎస్.ఐ.తో వచ్చిన ఇద్దరూ రామలింగం మీద చేయి చేసుకోబోయేరు.

'ఆగండి!' అన్న రామలింగం సింహగర్జనతో ఎస్.ఐ. ఒక్కసారి ఖంగుతిన్నాడు. "ఇన్ స్పెక్టరుగారూ! మీరు మాఇంటికి ఈ విధంగా అనుమతి లేకుండా వచ్చి నా మీద చేయి చేసుకుంటారా? మీ దగ్గర వారంటుందా?" అని దబాయించి, "ఇప్పుడే హోమ్ సెక్రటరీ గారిని కలిసి మీరు, ఆ రాజారావు కుమ్మక్కై ఎలా మాప్రాణం తీస్తున్నారో కంప్లైయింట్ చేసి నిన్ను రెండు రోజుల్లో ఆదిలాబాద్ అడవుల్లోకి ట్రాన్స్ఫర్ చేయించకపోతే నా పేరు రామలింగం కాదు" అంటూ శివమెత్తినట్లు అరుస్తున్న అరుపులు విని రాజారావు మరొక్కసారి కుంగిపోయేడు ఆ ఎస్.ఐ., తదితరులు మెట్లు దిగుతున్న చప్పుడు విని.

అన్నంత పనీ చేశాడు ఆ రామలింగం. ఆ రోజు తను ఆఫీసుకు వెళ్ళగానే ' సెక్రటరీగారు పిలుస్తున్నారు' అని బంట్రోతు చెప్పగానే రాజారావుకి భయంతో ఏడుపొచ్చింది. తమాయించుకుని ఎలాగైతేనేం సెక్రటరీ రూమ్లోకి వెళ్ళాడు. ఆయన లోపలి కెళ్తూనే'ఏమిటి, రాజారావ్, నువ్వు చేసిన పని? చదువుకున్న వాడవై ఉండి నీ విలాంటి పనులు చేస్తావా? హోమ్ మినిస్టరుకు దూరపు బంధువు అయిన రామలింగం అనబడే వ్యక్తి నీ కిరాయి దారుడట గదా! నీవేమో అతణ్ణి నానా యాతనలు పెడుతూ, చివరికి లోకల్ ఎస్.ఐ.తో కుమ్మక్కై ఆయన్ని తిప్పలు పెడుతున్నావటగా! ఆయన కంప్లెయింట్ చేస్తే ఆ ఎస్.ఐ. ని ఆదిలాబాద్ జిల్లాలోని బోధ్కు ట్రాన్స్ఫర్ చేసి ఈ రోజే రిలీవ్ చేశారు. నిన్ను కూడా హోమ్ డిపార్టుమెంటు నుంచి ట్రాన్స్ఫర్ చేసి వేరే డిపార్టుమెంట్కు వేయమని ఇప్పుడే హోమ్ మినిస్టరుగారు ఫోన్ చేశారు" అన్న మాట వింటున్న రాజారావు అధఃపాతాళానికి త్రొక్కివేయబడుతున్నట్లుగా ఫీలయి నిలదొక్కుకుని, "అది కాదు, సార్..." అని ఏదో చెప్పేలోపే, "ఇక నాకేమీ చెప్పనక్కరలేదు. నిన్ను ఈ రోజే రిలీవ్ చేస్తున్నాను" అన్న మాటలు విని రాజారావు మరోసారి పరాజితుడై 'ఇక చచ్చి గీపెట్టినా రామలింగం ఇల్లు ఖాళీ చేయడు. ఇక ఆ పై పోర్షను వాడి సొంతమే' అనుకుంటూ వాపోయేడు.

తన ప్రయత్నాల పర్యవసానంగా ఎటొచ్చీ రామలింగం ఇల్లు ఖాళీ చేయకపోగా, పాపం! ఆ ఎస్.ఐ. కి మాత్రం తన మూలాన ఆదిలాబాద్ ట్రాన్స్ఫర్,తనకి ఇన్నేళ్ళుగా ఉంటున్న హోమ్ డిపార్టుమెంటు నుంచి స్థాన చలనంతో రాజారావు మరీ కుంగిపోయేడు.

గబగబ వెళ్ళి ఆ రామలింగం గాడి గొంతు నులిమి చంపేద్దా మనుకున్నాడు. మళ్ళీ వాడు హోమ్ మినిస్టరు గారికి దూరపు బంధువు అని గుర్తు కొచ్చి, 'ఈసారి తనని జైలుకే పంపిస్తాడు. ఆ రామలింగం' అని తనకు తాను సర్ది చెప్పుకున్నాడు.

కాలం గడిచిపోతూనే ఉంది. రాజారావు మాత్రం రామలింగాన్ని ఇల్లు ఖాళీ చేయించలేకపోయాడు.

అయితే ఒక రోజు చుట్టపుచూపుగా చూసిపోదామని తన దూరపుచుట్టం ప్లీడరు గుమాస్తా సుబ్బారావుగారు తనింటికి వచ్చేరు. పిచ్చాపాటీ మాట్లాడుకున్న తరువాత యథాతథంగా రామలింగం ప్రస్తావనే వచ్చింది. అంతా విని, "ఏమిటి, రాజారావుగారూ, మీ రింత చిన్న విషయానికి భయపడ్తారా! వాడికి కరెంటు, నీళ్ళు ఆపండి. చచ్చినట్లు మూడు రోజుల్లో ఖాళీ చేస్తాడు" అని సుబ్బారావు ఇచ్చిన సలహాకి ఎంతగానో మురిసిపోయి, 'ఈసారి నాకు విజయం తథ్యం. ఇక రామలింగం పని గోవిందా!' అనుకుంటూ ఎంతో సంతోషంతో నీళ్ళకి, కరెంటుకి మీటర్లు ఎటొచ్చీ తన వాటాలోనే ఉండటం మూలాన ఇక ఏమాత్రం జాగు చేయక సుబ్బారావు వెళ్ళిపోగానే కరెంటు, నీళ్ళ కనెక్షన్లు తీసేసి ఎంచక్కా రాజారావు ముందర తలుపు వేసుకుని ఇంట్లో కూర్చున్నాడు, ఆ రోజు పేపరు చదువుకుంటూ. అయిదు నిముషాల్లో ముందర తలుపు కొడ్తూ ఉంటే, 'ఆ<! దారి కొచ్చేడు! రామలింగం కాళ్ళ బేరానికి వచ్చి ఉంటాడు' అనుకుంటూ విజయగర్వంతో వెళ్ళి రాజారావు బయట గది తలుపు తీసి ఎదురుగా నిలబడి ఉన్న రామలింగాన్ని చూసి ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నాడు తను త్రుటిలో సాధించిన ఈ విజయానికి.


"ఏమిటి,రాజారావు గారూ, ఈ అన్యాయం? కరెంటు, నీళ్ళు ఆపెయ్యటం తప్పుకదండీ!" అని ఇంకేదో అనేలోపే రాజారావు అందుకున్నాడు- "ఇన్నేళ్ళు ఈ ఇల్లు నీ బాబుదా ఉండటానికి! మర్యాదగా ఖాళీ చెయ్యకుంటే ఇలాగే తగిన శాస్తి జరుగుతుంది."

రామలింగం ఏదో అంటాడు అనుకున్నాడు రాజారావు. కాని,రామలింగం నోరు మూసుకుని, తలొంచుకుని నెమ్మదిగా, గంభీరంగా మెట్లెక్కుతూ పైకెళ్ళి పోయాడు. 'వాడి రోగం కుదిరింది. ఇక చచ్చినట్లు రేపటిలోగా ఇల్లు ఖాళీ చెయ్యాల్సిందే' అనుకుంటూ ఆ రోజు ఆనందంగా ఆఫీసుకు పోయేడు రాజారావు. సాయంత్రం ఇంటికి వచ్చిన రాజారావుకి భార్య లక్ష్మి చేతి కేవో కాగితాలిస్తూ "ఇవి రామలింగంగారు మీకు ఇమ్మన్నారండీ" అంటూ ఇచ్చిన కాగితాలను చూచిన రాజారావు హైరానా పడిపోయాడు. 'ఈ దొంగ పీనుగు కోర్టు నుండి నోటీసు ఇప్పించాడు ఇరవై నాలుగు గంటల్లో కరెంటు, నీళ్ళు ఇవ్వా'లని.అలా చేయకుంటే వెంటనే తనని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచవలసిందిగా లోకల్ ఎస్.ఐ.కి అందులో ఆదేశాలు ఉన్నాయి.

అది చదివిన రాజారావుకి మూర్ఛ వచ్చినంత పనైంది. తను అన్ని విధాలా ప్రయత్నించి రామలింగం ముందు ఓడిపోయాడు. నయాన చెప్పించేడు. రామలింగం వినేదు. పోలీసుల సహాయంతో భయపెట్టేడు. అది తనకే ఎదురు తన్నింది. చివరికి నీళ్ళు,కరెంటు ఆపితే వాడే ఖాళీ చేస్తాడు అనుకుంటే తననే పోలీసులతో అరెస్టు చేయించాలనుకున్న రామలింగం అంటే రాజారావుకి ఆనాటి నుండి కోపం కన్నా భయం పట్టుకుంది.

కొంపతీసి కొన్నాళ్ళు పోతే వీడు తననే ఇక్కడి నుండి తరిమేస్తాడేమోఅన్న ఆలోచన మనసులో కొస్తే, చేతిలోని నోటీసు జారి క్రింద పడింది. రాజారావు ఆలోచనల్లోంచి ఈ లోకంలో పడి 'ఇంకా ఆలస్యం చేస్తే జైలు తప్పదు ఈ రామలింగం మూలాన' అనుకుంటూ గబగబా వెళ్ళి నీళ్ళు, కరెంటు తిరిగి ఇచ్చాడు పై వాటాకి.

కొద్ది నిమిషాల తర్వాత మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు రామలింగం ఇంట్లోకి వచ్చి "చాలా థాంక్సండి. నీళ్ళు బాగా వస్తున్నాయి. కాకపోతే ఆ బాత్రూమ్లో పైపులు బాగా పాతబడి లీక్ అవుతున్నాయి. కొంచెం తొందరలో బాగు చేయిస్తే బావుంటుంది. లేకపోతే అనవసరంగా బంగారం లాంటి ఇల్లు పాడవుతుంది" అని చెప్పి- "వస్తానండి- నమస్కారం" అంటూ ప్రతి నమస్కారం కోసం కూడా చూడకుండా పైకి వెళ్ళిపోయాడు. ఆనాటి నుండి పైనున్న రామ



లింగం గుండె మీద కుంపటిలా తయారయ్యాడు రాజారావుకి.

ప్రస్తుతానికి రామలింగాన్ని ఇల్లు ఖాళీ చేయించే ప్రయత్నం ఇక విరమించుకుని ఏదో కాలం వెళ్ళబుచ్చుతున్నాడు రాజారావు,తన బి.పి.ని, డయాబెటి ్సని అదుపులో ఉంచు కుంటూ.

కొన్ని నెలల తర్వాత.....

ఒక రోజు తీరిగ్గా పేపరు చదువుకుంటున్న రాజారావుకి ప్రక్కనే బాత్‌రూమ్‌లో స్నానం చేస్తూ "అడగక ఇచ్చిన ముద్దే ముద్దు..."అంటూ తన రెండో కొడుకు పాడుతున్న పాట విని ఒళ్ళు మండి- "ఒరే, వెధవా, నోరు మూ సుకుని స్నానం చెయ్యి. లేకపోతే నోరు కుట్టించేస్తా" అంటూ పెద్దగా అరిచేడు. ఆ అరుపుతో అటు బాత్‌రూమ్ సైలెంట్‌గా అయింది.

'ఏమిటో! వీళ్ళకి బుద్ధి ఎప్పుడు వస్తుందో' అని నీరుకారిపోతున్న రాజారావుకి ఏదో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. అప్రయత్నంగానే ఆయన చేతులు ఎంతో ధీమాగా పెంచుకున్న తన బుంగ మీసాల వైపు పోయాయి.

ఆ రోజు రాజారావు ఆఫీసుకు సెలవు పెట్టి పై వాటా రెండు గదుల్లోని తాతలనాటి తాలూకు వస్తువులు ఒక్కొక్కటీ క్రిందకు దించి సాయంత్రా నికల్లా ఆ రెండు గదులుఉ ప్రక్కనున్న బాత్‌రూ మ్‌ని శుభ్రంగా కడిగించి, తమ పిల్లలు ఇద్దరు ఉంటున్న క్రింద గది ఖాళీ చే ్సి వాళ్ళ బట్టలు, పుస్తకాలు అన్నీ తీ ్సి పై గదుల్లోకి సర్దే ్సి తాళం వే ్సి గబ గబ క్రింది కొచ్చేడు.

పైనున్న రామలింగానికి ఎప్పుడూ గడప దాటని ఆయన భార్య, కూతురు రాజేశ్వరికి రాజా రావు వాలకం ఏమీ అర్థం కాలేదు. 'పోనీలే! మన కెందుకు? మన జోలికి రావడం లేదు కదా!' అని సర్ది చెప్పుకున్నారు. అయితే రాజారావు భార్య మాత్రం "ఎందుకండీ ఆ కుర్రవెధవల్ని పైకి పంపుతారు? వాళ్ళకి చాలా కష్టం కదుటండీ ఎక్కేమెట్లు, దిగే మెట్లతో" అంటే, "ఏమిటి నీ చాదస్తం?కానీ. ఆ వయసులో ఉన్న వాళ్ళు కాకుంటే నువ్వూ నేనటే ఇప్పుడు మెట్లెక్కేది? వాళ్ళని పైకి పంపితే వాళ్ళ చదువులేవో వాళ్ళు చూసుకుంటారు. అయినా పెరుగుతున్న పిల్లలు- వాళ్ళకి కూడా ప్రత్యేకంగా వాళ్ళ గదులు ఉండటం మంచిదే కదా!" అంటే భార్య లక్ష్మీదేవి తనలో తానే సర్దుకుంది, భర్త చెప్పిన మాటలు నిజమే అని అనుకుంటూ.

కొడుకు లిద్దరూ సాయంత్రం కాలేజీ నుండి ఇంటికి రాగానే వాళ్ళ గదులు పైకి మార్చబడ్డా యని తెలి ్సి పెద్దవాడు తారాజువ్వలా పైకి లేవబోతూ ఉంటే, తమ్ముడు అన్న చెవిలో ఏదో ఊదేడు. అంతే! ఇద్దరూ నవ్వు మొహంతో గబగబ మెట్లెక్కి పైకి వెళ్ళిపోయేరు, తమ్ముడు "క ్సగా ఉంది. క ్సక ్సగా ఉంది" అని పాడుతూ ఉంటే.

సాయంత్రం అలా షికారుకెళ్ళి ఇంటికొచ్చిన రాజారావు భార్య నడిగి పిల్లలు పై రూముల్లోకి వెళ్ళారని తెలుసుకుని చిరునవ్వు నవ్వుకున్నాడు తన మొదటి పాచిక పారిందని సంతోషిస్తూ.

కాలం దొర్లిపోతోంది. రాజారావు జీవితపు పుట ల్లో మరో నాలుగు నెలలు గడిచాయి.

ఒక రోజు....

రాజారావు సుష్టుగా భోంచే ్సి ఆఫీసు కెళ్దామ నే లోపే పై పోర్షను రామలింగం ఎదురయ్యేడు ఇంటి గుమ్మం ముందు. భర్త చేతికి టిఫిన్ డబ్బా అందించబోయిన లక్ష్మి రామలింగాన్ని చూ ్సి మళ్ళీ ఇంకేం రాద్ధాంతం చేస్తాడో అని భయపడ ంది. కాని రామలింగం భర్తతో అన్న మాటలు విని మూ ర్ఛపోబోయి తమాయించుకుని- 'ఇది కలా! నిజమా' అన్నట్లు పిచ్చిదానిలా భర్త వంక చూ ్సింది. భర్త రాజారావు మాత్రం 'ఇది కలకా దు- వచ్చి నిజం' అన్నట్లు ధీమాగా భార్య వంక చూ సేడు. 'ఏమిటి మీరు చే ్సిన ట్రిక్' అన్నట్లు భార్య తనవంక చూ స్తే 'వెయిట్ అండ్ ్సి' అన్నట్లు మొహం పెట్టేరు రాజారావు గారు దర్జా గా.

ఆ మరునాడే రామలింగం అంతకు ముందు రోజు చెప్పినట్లుగా ప్రొద్దున్నే ఒక లారీ తెప్పించు కుని ఇల్లు ఖాళీ చే ్సి వెళ్ళిపోయేడు తాళంచెవి రాజారావు చేతి కిచ్చి.

గంభీరంగా తాళంచెవులు తీసుకుని ఇంట్లోకి వచ్చిన భర్త చేతిలో కాఫీ కప్పు ఉంచి, "ఇంతకీ మీరు ఆ రామలింగాన్ని కుక్కిన పేనుగా మార్చిన ఉదంతం ఏమిటి?" అని అడగబోయిన లక్ష్మి భర్త గాంభీర్యాన్ని చూ ్సి బెరుకు తిని, 'అయినా నాకెందుకులే! ఎలాగోలాగ ఇల్లయితే ఖాళీ చే సే డు ఆ రామలింగం గొడవలేకుండా' అనుకొని తనలో తానే సర్దుకుంది.

అయితే ఇల్లు ఖాళీచే ్సి ఎక్కడో ఇల్లు తీసు కున్న రామలింగం మాత్రం ఆటోలో భార్య, కూతు రు ప్రక్కనే కూర్చునుంటే గత కొద్ది నెలలుగా తను ఆ ఇంట్లో ఎంత ఇబ్బంది పడినదీ గుర్తుకొచ్చి నిట్టూర్పు విడిచాడు. అదంతా 'ఒక పీడ కలగా ఎంత మరచిపోదామనుకున్నా, మరచిపోలేని 'ఆ జులాయి వెధవలు' -అంటే రాజారావుగారి ఇద్దరి కొడుకుల పోకిరీ వేషాలు మాత్రం మనసులో చెర గని ముద్రవేశాయి.

ప్రొద్దున్న లేస్తూనే ఆ పెద్దవాడు ఆసనాలేస్తా నంటూ చిన్న నిక్కరు వేసుకుని ఇంటి ముందర వరండాలో కుప్పిగంతులుతో మొదలయ్యేది రోజూ దినచర్య. కొద్ది నిముషాల తర్వాత వాళ్ళ రెండోవాడు నిద్ర లేవడంతోనే 'విజిలు నోట్లో పెట్టుకుని పడుకుంటాడేమో రాత్రి పడుకునేటప్పు డు' అన్నట్లుగా మొదలెడతాడు పెద్దగా ఈల పాట. అలా పాడుకుంటూ రాజేశ్వరి బట్ట లారె య్యడానికి, పాలవాడొ స్తే పాలు పోయించుకోడాని కి బయటకి వచ్చినప్పుడల్లా వెకిలిగా విజిలు వేస్తూండే వాడు. మరి కొద్ది సేపయిన తర్వాత ప్రక్కనున్న బాత్‌రూమ్ లోంచి పాటలు, "భువనే శ్వరి, కామేశ్వరి, రాజేశ్వరి ఇకనైనా కరుణించవే" ఆ వెధవ 'కీచు' గొంతుకతో.తరువాత కాలేజీకి వెళ్తూ ఒకసారి వరండాలో ఆగి జేబులో పెట్టుకున్న దువ్వెన తీ ్సి, ఆ వెధవ గిరజాల జుట్టుని ఏదో సాగదీస్తూ ఎవరూ చూడకుండా ఇంట్లోకి తొంగి చూ ్సి,అక్కడే రాజేశ్వరి ఉంటే వెకిలి నవ్వులు నవ్వుతూ, విజిలు వేసుకుంటూ, పాటలు పాడు కుంటూ మెట్లు దిగిపోతూ ఉంటే, ఆ పోకిరీ వెధవల క్రీగంటి చూపుల నుండి పెళ్ళీడు కొచ్చిన రాజేశ్వరిని వేయికళ్ళతో కాపాడుకుంటున్న ఆ రామలింగం దంపతులు వి ్సిగి వేసారి ఇంటిగు ట్టు రట్టవక ముందే కళ్ళు తెరవాలి అనుకుని అర్జంటుగా ఒక ఇల్లు చూసుకుని పాలు పొంగించే రు.

రామలింగం ప్రశాంతంగా గాలి పీల్చేడు- 'ఎలా గైతేనేం, తన ముద్దుల తనయ ఆ పోకిరీ వాళ్ళ బారినుండి కాపాడబడింది కదా' అని.

రాజారావు మనస్సు ఆనందంతో ఉప్పొంగింది.

అయితే 'జులాయి వెధవ' అని బిరుదివ్వబడ్డ రాజారావు రెండవ కొడుకు ఎలాగైతేనేం రాజేశ్వరి మనసు దోచేశాడని, ఆ దోచిన మనసును బాగా పదిలంగా చూసుకోమని రాజేశ్వరి గత కొద్ది నెల లుగా ఆ 'జులాయి'కి దాదాపు వంద ఉత్తరాలు వ్రా ్సినట్లు, దానిని 'నా ప్రాణంకన్నా భద్రంగా కాపాడుకుంటా'నని ఆ ప్రేమికుడు జవాబులు వ్రా ్సినట్లు రామలింగానికి తెలి సేసరికీ రాజారా వు ఇంటి పై వాటా నెలకి పదిహేను వందల చొప్పున అద్దెకిచ్చి ఆరు నెలల అడ్వాన్సు కూడా పుచ్చేసుకున్నాడు, 'గెలుపు తనదే' అని లోలోన మురి ్సి పోతూ

అయితే రాజారావుకి కూడా అప్పటికి తెలియ దు తను అరిచి గీపెట్టినా రామలింగం నయాపై సా కట్నం ఇవ్వడనీ, తన రెండవ కొడుకు రాజేశ్వ రిని తప్ప వేరెవరినీ పెళ్ళి చేసుకోనని పట్టుబట్టా డని ★

